www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
17.07.2024
సంపుటి:2 సంచిక:273

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## కేసీఆర్‌కు స్వల్ప ఊరట

- నరసింహారెడ్డి ప్రెస్ మీట్ పెట్టడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం
- సొంత అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారని ప్రశ్నలు
- ఆయనను తప్పించాలని ప్రభుత్వానికి సూచన
- విద్యుత్ కమిషన్ చైర్మన్ గా మరో న్యాయమూర్తిని నియమించాలని ఆదేశం
- చైర్మన్ పదవికి నరసింహారెడ్డి రాజీనామా

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్ల కాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేసేందుకు నియమించిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్ కమిషన్ చైర్మన్ గా ఉంటూ ప్రెస్ మీట్ ఎలా పెడతారని..తన అభిప్రాయాల్ని ఎలా వెలిబుచ్చాతారని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తి న్యాయం చెప్పడమే కాకుండా.. నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. విద్యుత్ కమిషన్ చైర్మన్ గా మరొక జడ్జిని నియమించాలని సూచించారు. చీఫ్ జస్టిస్ సూచనకు తెలంగాణ ప్రభుత్వ లాయర్ అంగీకరించారు. మధ్యాహ్నం తర్వాత కొత్త విద్యుత్ కమిషన్ చైర్మన్ గా

..మిగతా 2 లో




## ఢిల్లీలో మళ్లీ ఉద్యమం

..మిగతా 2 లో





## రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికం

- కుటుంబం గుర్తింపు కోసమే రేషన్ కార్డు
- జూలై 18న లక్ష వరకు రుణమాఫీ
- ఆ రోజే రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు
- అధికారులు అందరి డౌట్స్ తీరుస్తారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### 18న రూ.లక్ష రూపాయల వరకు రుణమాఫీ

జూలై 18న రూ.లక్ష వరకు రుణమాఫీ జరుగుతుందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ రోజు సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయని చెప్పారు. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరు అవుతారని వివరించారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమ చేసుకుంటే మాత్రం బ్యాంకర్లపైన కఠిన చర్యలు ఉంటాయని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భారీ రుణమాఫీపై నెలకొన్న ప్రధాన సందేహంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. రుణమాఫీకి అర్హత పొందాలంటే ఆ రైతుకు రేషన్ కార్డు తప్పకుండా ఉండాలనే నిబంధనపై రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2 లక్షల పంట రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన ఉందని.. రేవంత్ రెడ్డి కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ సచివాలయంలో మంగళవారం (జూలై 16) జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఇతర మంత్రులు, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీకి ఏర్పాట్లు శరవేగంగా చేస్తోంది. ఆగస్టు పదిహేనో తేదీలోపు రుణమాఫీ చేసి చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. అప్పటి వరకూ కాకండా ముందుగానే రైతుల

..మిగతా 2 లో



## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

- కండ్లు తిరిగి పడిపోయిన ఎమ్మెల్సీ
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వర్గాల ప్రకటన
- తిరిగి జైలుకు కవిత

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణల కారణంగా ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో తీహార్ జైలు అధికారులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిసింది. ఆమెను దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించారు. ఢిల్లీ లిక్కర్

..మిగతా 2 లో



## ఫిరాయించినోళ్లపై వేటు వేయండి

- రాష్ట్రంలో ప్రొటోకాల్ పాటించడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు
- స్పీకర్ కు ఆ పార్టీ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, పలు నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్లు సమర్పించారు. బీఆర్ఎస్ బీ ఫాంపై గెలుపొంది పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. అదే విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన వారికి ప్రాధాన్యత ఇస్తూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. వీటిన్నింటిపై దృష్టి సారించి, పరిష్కరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. స్పీకర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద గౌడ్ ఉన్నారు.

## ప్రభుత్వ షరతులు విచిత్రం

- తోటలకు రుణమాఫీ చేయకపోవడం సరికాదు
- 10 లక్షల ఎకరాలకు ఎగనామం పెట్టే కుట్ర
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన పంటల రుణమాఫీ మార్గదర్శకాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెండు లక్షలకు పైగా అప్పున్న రైతులు, ఆ అప్పును కడితేనే రుణమాఫీ చేస్తం అంటున్నారు. అంటే అప్పు మాఫీ కోసం బయట మూడు రూపాయలకు మళ్లా అప్పు తెచ్చుకునే పరిస్థితి. అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకో అన్నట్లుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుకు అప్పు ఎప్పుడు పుట్టాలి..? ఎప్పుడు కట్టాలి..? ఎప్పుడు మీరు జమ చేయాలి..? ఎంత ఆలస్యం జరుగుతుందో తెలుసా..? ఇలాంటి షరతులు అవసరం లేదు. మీరు ఇచ్చే రెండు లక్షల

..మిగతా 2 లో



## రేపు డీఎస్సీ

- ఏర్పాట్లలో అధికారులు
- ఆగస్టు 5 వరకు పరీక్షలు
- ప్రతిరోజు రెండు షిఫ్టుల్లో..
- మొత్తం 2,79,956 అప్లికేషన్లు
- 14 జిల్లాల్లో.. 56 ఎగ్జామ్ సెంటర్లు

..మిగతా 2 లో



## ఎంఐఎం.. కాంగ్రెస్ లో విలీనమవుతుంది

- హస్తం పార్టీతో చట్టాపట్టాలు
- పార్టీ మారిన 10 స్థానాల్లో బైపోల్ పెట్టాలి
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## ప్రేమోన్మాది చేతిలో గాయపడిన కుటుంబానికి అండగా కేటీఆర్

- రూ.5 లక్షల ఆర్థిక సాయం
- బాధిత కుటుంబాలకు భరోసా

## రుణమాఫీ నిబంధనలు.. రైతులకు ఉరితాళ్లు




- ఎన్నికల ముందు చెప్పిందేంటి? ఇప్పుడు చేస్తున్నదేంటి?
- ఈ మార్గదర్శకాలు అప్పుడు ఎందుకు చెప్పలేదు
- తెలంగాణ ప్రజలను అవమానించిన కాంగ్రెస్
- లబ్ధిదారులను కుదించేందుకు కుట్రలు
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రైతుల రుణమాఫీ అంశంపై రాజకీయాలు జరుగుతున్నాయి. రైతులకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంటే, రుణమాఫీ మార్గదర్శకాలు లబ్దిదారులను తగ్గిస్తాయని, సగం మంది రైతులకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. రైతు రుణమాఫీ నిబంధనలు రైతులపాలిట ఉరితాడుగా మారతాయంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండు పర్యాయాలు అధికారంలో

..మిగతా 2 లో



## రా'బంధువు'లు

- చుట్టాల తప్పుడు ప్రచారం తట్టుకోలేక యువజంట ఆత్మహత్య
- వీడియో విడుదల చేసి సూసైడ్
- ఇంటర్వ్యూకు వెళ్తున్న ఇంట్లో చెప్పి.. గోదారిలో దూకి బలవన్మరణం
- నిజామాబాద్ జిల్లాలో దారుణం



..మిగతా 2 లో



# రా'బంధువు'లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. నవీపేట మండలం ఫకీరాబాద్‌మిట్టాపూర్ మధ్య ట్రైన్ కింద పడి యువ దంపతుల ఆత్మహత్య చేసుకున్నారు. బంధువుల దుష్ప్రచారం భరించలేక తాము చనిపోతున్నామని సెల్ఫీ వీడియో రికార్డు చేసి ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన అనిల్ (28), శైలజ (24) దంపతులు. వీరికి ఏడాది క్రితం వివాహం జరిగింది. పెళ్లి తర్వాత వీరి సంసారం సజావుగానే సాగింది. అయితే తాను చేసిన ఓ తప్పును తన పిన్ని బంధువులదరికీ చెప్పినట్లు శైలజ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ తప్పును తన బావ, అత్తమామలు క్షమించినా పిన్ని మాత్రం వదలకుండా అందరికీ చెబుతోందని సెల్ఫీ వీడియోలో వాపోయింది. ఆమె అందరికీ చెప్పటం వల్ల తాము సమాజంలో తలెత్తుకోలేక పోతున్నామని అందుకే చనిపోవాలని నిర్ణయం తీసుకున్నామని శైలజ వెల్లడించింది. 'మేం చనిపోవటానికి కారణం మా పిన్ని. సవంత్సరం క్రితం నేనో తప్పు చేశా.. ఆ తప్పును మా బావ కూడా ఏమనలేదు. అప్పటి వరకు నా బావ కానీ.. నా అత్త మామ కానీ ఎవ్వరూ ఏమీ అనలేదు. విషయం తెలిసిన తర్వాత మా పిన్ని ఒకరిద్దరికి చెప్పింది. వాళ్ల రిలేషన్‌లో కొంత మందికి చెప్పింది. నేను చేసిన తప్పు గురించి ఎవరికి చెప్పొద్దని మా పిన్నికి చెప్పాం. అయినా ఇంకా చెబుతూనే ఉంది. బంధువుల మాటలు తట్టులేక మా బావ మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేసిండు. ఆ మాటలు తట్టుకోలేకనే మందు తాగిండు. ఈ మధ్య మరికొంత మందికి చెప్పింది. దాని వల్ల మేం బయట మొహం చూపించుకోలేక పోతున్నాం. మేం చనిపోవాలని నిర్ణయించుకున్నాం. మా అత్త మామలను ఎవర్నీ ఎవరూ అడగాల్సిన పనిలేదు. ముఖ్యంగా మా అత్తమామలను నిలదీసే హక్కు మా అన్నకు లేదు.' అంటూ యవ జంట సెల్ఫీ వీడియో రికార్డు చేసి ఆత్మహత్య చేసుకున్నారు.తాము బాసర వద్ద గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియోలో రికార్డు చేసి కోటగిరి ఎస్ఐ సందీప్‌కు పంపారు. అప్రమత్తమైన ఎస్ఐ వెంటనే.. వెంటనే నవీపేట్ ఎస్సై యాదగిరి గౌడ్ సహాయంతో బాసర గోదావరి నది వద్ద గాలింపు చర్యలు చేపట్టారు. అయినా వారి ఆచూకీ కనిపించలేదు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా మిట్టాపూర్ శివారులో రైల్వే ట్రాక్‌పై ఇద్దరి మృతదేహాలను పోలీసులు గుర్తించారు. అనంతరం వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు, వివరాలు తెలియాల్సి ఉంది.



# రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికం



మొదటిపేజీ తరువాయి

అకౌంట్లలో రూ. లక్ష జమ చేయాలని నిర్ణయించారు. ల ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నారు. 18 సాయంత్రం లోగా రైతుల రుణ ఖాతాల్లో నిధులు జమ అవుతాయి. అదే రోజు రైతు వేదిక ల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహిస్తారు. ఇం◌ుదలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

**కుటుంబానికి రూ. రెండు లక్షలు**

తెలంగాణలో భూమి ఉన్న ప్రతి రైతు కుటుం బానికి రూ.2 లక్షల మేర రుణమాఫీ అమలు చేస్తామని ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించారు. రేషన్ కార్డుల ఆధారంగా డేటా బేస్ ను రెడీ చేశారు. కుటుంబాల ప్రాతిపతిక తీసుకున్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13 వరకూ పంట రుణాలు తీసుకున్నవారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుంది. రుణమాఫీపై రైతులకు ఉన్న అనుమానాలను పరిష్కరించాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

**ఇప్పటికే బ్యాంకర్ల వద్ద నుంచి అందిన రుణఖాతాల సమాచారం**

ఆగస్టు 15లోగా అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి బ్యాంకర్ల వద్ద నుంచి సమాచారం తీసుకునే ప్రయత్నంలో వ్యవసాయశాఖ ఉంది. బ్యాంకర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా రుణమాఫీ చేస్తున్నారు. మార్గదర్శకాలలో కొంత గందరగోళం ఉండడంతో రుణమాఫీ అర్హుల జాబితాలో తమ పేరు ఉంటుందా లేదా అన్న ఆలోచనలో రైతులు ఉన్నారు. కటాఫ్ తేదీ ప్రకారం కొంత మంది రైతులు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించారు . వారు కొత్త రుణాలు తీసుకోకపోతే రుణమాఫీ వర్తిస్తుందా లేదా అన్న సందేహాలతో రైతులు ఉన్నారు. వారందరికీ క్లారిటీ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**ఆగస్టు పదిహేను లోపు మరో రూ. లక్ష**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియ మొదలైంది. భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2లక్షల వరకు పంట రుణమాఫీ వర్తించనుంది. ఈ పథకాన్ని స్వల్పకాలిక పంట రుణాలకు వర్తింపజేస్తారు. 2018 డిసెంబరు 12వ తేదీ లేదా ఆ తర్వాత మంజూరైన, రెన్యూవల్ అయిన రుణాలకు, 2023 సంవత్సరం డిసెంబరు 9వ తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకాన్ని అమలు చేస్తారు. పౌరసరఫరాల శాఖ జారీ చేసిన ఆహారభద్రత కార్డును ప్రమాణికంగా తీసుకుంటున్నారు. కుటుంం ప్రాతిపదికన తీసుకుంటున్నందున ఈ షరతులు పెట్టారు.

# ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

స్కామ్ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు కవితపై ఉన్న సంగతి తెలిసిందే. దాదాపు ఐదు నెలల నుంచి కవిత జైలులో ఉండగా.. ఆమె బెయిల్ పిటిషన్లను కోర్టులు తోసిపుచ్చుతూ ఉన్నాయి. ప్రస్తుతం సీబీఐ, ఈడీ వేర్వేరు కేసులు నమోదు చేయగా.. ఆ రెండు కేసుల్లోనూ కవిత అరెస్టు అయ్యారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత తొలిసారిగా మార్చి 15న హైదరాబాద్ లో అరెస్ట్ అయ్యారు. ఈడీ ఈ అరెస్టు చేసింది. అనంతరం కవితను ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు అయిన రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అప్పటికే ఒకసారి అరెస్టు అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను.. ఏప్రిల్ 11న మరోసారి సీబీఐ ఇదే కేసులో అరెస్టు చేసింది. తొలుత ఈడీ కవితను అరెస్టు చేయగా.. తీహార్ జైలులో ఉన్న కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసింది. అయితే, ఈ అరెస్టులపై కవిత తొలి నుంచి న్యాయస్థానంలో పోరాడుతున్నారు. ఎన్నోసార్లు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ పిటిషన్లు వేశారు. ప్రతిసారి అక్కడ ఆమెకు చుక్కెదురు అవుతూనే ఉంది.

**దీన్ దయాల్ ఆస్పత్రి డాక్టర్లు కీలక ప్రకటన**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనారోగ్యంపై దీన్ దయాల్ ఆస్పత్రి డాక్టర్లు కీలక ప్రకటన చేశారు. సుమారు రెండు గంటల పాటు వైద్యం చేసిన అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉందని.. వైద్యులు ప్రకటించారు. అనంతరం ఆస్పత్రి నుంచి కవిత డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రి నుంచి నేరుగా మళ్లీ తీహార్ జైలుకే తీసుకెళ్లారు అధికారులు. కాగా.. రెండు రోజులుగా కవిత జ్వరంతో బాధపడుతున్నారు. మంగళవారం నాడు నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రికి ఉన్నతాధికారులు తరలించారు. రెండు గంటల పాటు ఆస్పత్రిలోనే కవిత ఉన్నారు. కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని.. డిశ్చార్జ్ చేసి తీసుకెళ్లొచ్చని వైద్యులు ప్రకటించారు. దీంతో కవితను యథావిధిగా తీహార్ జైలుకు తరలించారు.

# ప్రభుత్వ షరతులు విచిత్రం

మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ చేయాలి. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుందనడం దారుణం. అంటే దీర్ఘకాలిక పంటలకు లేదన్నట్లు.. బత్తాయి తోట, మామిడి తోట, ఫాం ఆయిల్ ఇలాంటి పంటలకు రుణమాఫీ లేదు. అంటే దాదాపు పది లక్షల ఎకరాలకు రుణమాఫీ లేనట్టే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రీషెడ్యూల్ చేసుకున్న వారికి రుణాలు వర్తించవు అన్నారు. తీవ్రంగా రైతులు నష్టపోయినప్పుడు, కరువు పరిస్థితులు ఉన్నపుడు, వరదలు వచ్చి పంట పొలాలు కొట్టుకుపోయినప్పుడు రీషెడ్యుల్ చేస్తారు. నిజానికి వారే ఇంకా ఎక్కువ ఇబ్బందుల్లో ఉన్నవారు. వారికి రుణమాఫీ లేదని చెప్పడం దుర్మార్గం. సకాలంలో తీసుకున్న అప్పులు కట్టిన వారికి మొండి చేయి చూపడం సరికాదు. దీన్ని కూడా ఆలోచించాలి. రైతును సానుభూతితో చూడాలి. రుణమాఫీ వారికి కూడా చేయాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు చెప్పారు.రుణమాఫీ అమలుకు స్టార్టింగ్ డేట్ ఉండదు.. ఎండింగ్ డేట్ ఉంటుంది. మేము అలాగే చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 12, 2018 కంటే ముందు తీసుకున్న రుణాలకు వర్తించదు అంటున్నారు. ఇలా కొందరు రైతులకు కోత పెట్టినట్లే కదా. ఇది తీవ్రమైన అన్యాయం. అసలు వడ్డీ కలిపి రెండు లక్షలు మాఫీ చేస్తం అన్నారు. కానీ



మీరు అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తం అన్నారు. కానీ, 8 నెలల కాలానికి వడ్డీ ఎవరు భరించాలి. మీరు మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రుణమాఫీ చేయాలి. అమలు చేసే దాకా అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలి. గతంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రామాణికం కాదు అన్నారు. నాలుగు రోజుల తర్వాత రేషన్ కార్డే ప్రామాణికం అంటున్నారు. ఎన్నికల ముందు వడ్లకు బోనస్ ఇస్తాం అన్నారు. ఎన్నికల తర్వాత సన్నాలకు మాత్రమే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.. పది శాతం సన్నాలకు ఇచ్చి, 90శాతం రైతులకు పంగనామాలు పెడుతున్నరు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ఢిల్లీలో మళ్లీ ఉద్యమం

- శాంతియుత ర్యాలీ నిర్వహిస్తాం
- పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే
- హర్యానా సరిహద్దుల్లోనే రైతుల బస

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

హర్యానా, పంజాబ్‌లను వేరుచేస్తూ శంభు సరిహద్దులో ఏర్పాటు చేసిన దిగ్బంధాలను హర్యానా ప్రభుత్వం తొలగించడంతో మరోసారి రైతులు ఢిల్లీకి ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. జంతర్‌మంతర్‌లో కానీ, రామ్‌లీలా మైదానంలో కానీ శాంతియుత నిరసనలకు దిగుతామని భారతీయ కిసాన్ యూనియన్ అధ్యక్షుడు జగ్జిత్ సింగ్ దలేవాల్ మంగళవారం తెలిపారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వడంతో సహా పలు డిమాండ్లపై రైతులు గత కొన్నాళ్లుగా నిరసలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఫిబ్రవరిలో చేపట్టిన 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో అప్పటి నుంచి హర్యానా సరిహద్దుల్లోనే రైతులు బస చేస్తున్నారు. ఘర్షణల క్రమంలో శంబు సరిహద్దు వద్ద అధికారులు రోడ్లు మూసివేసి రాకపోకలను నిలిపి వేశారు. ఈ నేపథ్యంలో సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించాలని పంజాబ్ హర్యానా హైకోర్టు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొంది. అయితే, శాంతిభద్రతల పరిస్థితిని ఉటంకిస్తూ కోర్టు ఆదేశాలపై హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

మళ్లీ ఆపితే ప్రభుత్వానిదే బాధ్యత..

కాగా, ఈసారి తమను అడ్డుకున్నా, రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేసిన హర్యానా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని జగ్జిత్ సింగ్ దలేవాల్ తెలిపారు. రైతు నిరసనలపై గత మార్చిలో అరెస్టు చేసిన నవదీప్‌సింగ్‌కు సంఘీబావంగా బుధవారం నాడు శాంతియుత నిరసన తెలుపుతామని చెప్పారు. ఫిబ్రవరిలో రైతులు, భద్రతా బలగాలకు మధ్య తలెత్తిన ఘర్షణల్లో బటిండాకు చెందిన 21 ఏళ్ల యువరైతు సుభ్‌కరణ్ సింగ్ పంజాబ్‌హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి వద్ద ప్రాణాలు కోల్పోయాడు

# ఎంఐఎం.. కాంగ్రెస్ లో విలీనమవుతుంది

- హస్తం పార్టీతో చట్టాపట్టాలు
- పార్టీ మారిన 10 స్థానాల్లో బైపోల్ పెట్టాలి
- 200 శాతం దానం సెగ్మెంట్లో ఉప ఎన్నిక
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** బీజేపీలో.. బీఆర్ఎస్ మెర్జ్ అవుతుందని అసదుద్దీన్ అంటున్నాడని, ఇందులో ఏమాత్రం నిజం లేదని, కానీ ఎంఐఎం పార్టీయే.. కాంగ్రెస్ లో విలీనమవుతుందని బీజేఎల్పీ నేత ఏలేటి మాహేశ్వర్ రెడ్డి చిట్ చాట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ బీజేఎల్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం ఇప్పటికే కాంగ్రెస్ తో చట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అసద్ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సరి కాదని కొట్టిపారేశారు. రేవంత్ సర్కార్.. రైతులను ఇబ్బందులు పెట్టేందుకే మాఫీకి నిబంధనలు తీసుకొచ్చిందని ఏలేటి విమర్శలు చేశారు. గత ప్రభుత్వంపై విద్యుత్ కొనుగోలులో అవినీతి అంటూ వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీకి కమిషన్ ను ఏర్పాటుచేసిందని, అయితే విచారణ కమిషన్ చైర్మన్ ను మార్చాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును రేవంత్ దున్నపోతుపై వాన పడినట్టుగా భావిస్తున్నారని చురకలంటించారు. ఈ కమిషన్ ఎంక్వైరీలో పారదర్శకత పాటించడం లేదని, అందుకే సీబీఐ విచారణకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి 10 మంది ఎమ్మెల్యేలు మారారని,అయితే ఆ 10 స్థానాల్లో బై ఎలక్షన్ పెట్టాలని ఆయన డిమాండ చేశారు. ఉప ఎన్నిక జరిగితే బీజేపీకి ప్లస్ అవుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు రాకముందే కాంగ్రెస్ 2/3 వంతు సభ్యులను మెర్జ్ చేసుకోవాలని ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. అయితే 200 శాతం దానం నాగేందర్ అసెంబ్లీ సెగ్మెంట్లో ఉప ఎన్నిక తథ్యమని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రేపు డీఎస్సీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** డీఎస్సీ పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. కాగా ఏర్పాట్లలో విద్యాశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో 56 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటుచేశారు. కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టనున్నారు. ఇప్పటికే అభ్యర్థులను వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షలు గురువారం మొదలై.. ఆగస్టు 5వ తేదీ వరకు జరగనున్నాయి. కాగా ప్రతి రోజు రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిరోజు జూలై18వ తేదీన స్కూల్ అసిస్టెంట్ (సోషల్, ఫిజికల్ సైన్స్) తెలుగు మీడియం పోస్టులకు ఫస్ట్ షిఫ్టిలో, సెకండ్ షిఫ్ట్ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు పరీక్ష నిర్వహించనున్నారు. చివరి రోజు ఆగస్టు 5న ఫస్ట్ షిఫ్ట్ లో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పోస్టులకు, సెకండ్ షిఫ్ట్ లో లాంగ్వేజీ పండిట్ (హిందీ) పోస్టులకు పరీక్ష జరగనుంది. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కింద మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మే 29న నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా దరఖాస్తు ప్రక్రియ జూన్ 20న ముగిసింది. దీనికి మొత్తం 2,79,956 అప్లికేషన్లు వచ్చాయి. కాగా 11,062 ఖాళీల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీలు 6,508, భాషా పండితులు 727, పీఈటీలు 182, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఉన్నాయి. కాగా స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు అత్యధికంగా 1,61,746 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్జీటీకి 88,007, భాషా పండితులు 18,211, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుకు 11,992 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాస్తవానికి ఏప్రిల్ 4 వతేదీతో డీఎస్సీ దరఖాస్తు గడువు ముగిసింది. అయితే డీఎస్సీకి ముందే టెట్ నిర్వహించాలన్న నిరుద్యోగుల డిమాండ్‌కు తెలంగాణ ప్రభుత్వం జూన్ 20 వరకు దరఖాస్తుల గడువు పెంచింది. కాగా గతంలో జూలై 17 నుంచి 31 వరకు పరీక్షలుంటాయని ప్రకటించిన విద్యాశాఖ అభ్యర్థుల డిమాండ్ మేరకు ఈనెల 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహిస్తామని రీషెడ్యూల్ చేసింది.

# రుణమాఫీ నిబంధనలు.. రైతులకు ఉరితాళ్లు

మొదటిపేజీ తరువాయి

ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలని కాంగ్రెస్ నేతలు అడ్డగోలు హామీలు ఇచ్చారన్నారు.

**కేసీఆర్‌ను ఓడించేందుకు అడ్డగోలుగా హామీలు**

'ఎన్నికల సమయంలో బహిరంగ సభల్లో కిసాన్, యువ, దళిత పాలసీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి 6 పేజీల నిబంధనలు (రుణమాఫీ మార్గదర్శకాలు) రూపొందించింది. రుణమాఫీ జరగాలంటే తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేస్తూ నిబంధన పెట్టారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మరోసారి మోసగించింది.

**పదేళ్లుగా తెల్లరేషన్ కార్డులు జారీ చేయలేదు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల నుంచి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయలేదు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, రేషన్‌కార్డు దరఖాస్తులు తీసుకొని 7 నెలలయినా ఒక్కరికీ కూడా మంజూరు చేయలేదు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో విశ్వసనీయత లేని నేత అంటూ కేసీఆర్‌ను సీఎం పీఠానికి దూరం చేశారు. కానీ తనకు ఐదేళ్ల అధికారం ఉందని, ఏమైనా చేయవచ్చు అన్నట్లు రేవంత్ రెడ్డి పరిపాలన చేస్తున్నారు. రైతుల పక్షాన నిలిచింది బీజేపీ. అందుకే మద్దతు ధరలను ఎన్డీఏ ప్రభుత్వం రెట్టింపు చేసింది. మేం నిబంధనలు ప్రకారం దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మాన్ నిధి ఇస్తున్నాం. కానీ కాంగ్రెస్ రేషన్ కార్డ్ తప్పనిసరి లాంటి నిబంధనలు, ఇంటికి రూ.2 లక్షల రుణమాఫీ అంటూ సగం మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతుందని' ఈటల రాజేందర్ ఆరోపించారు.



**ఆకలిని భరిస్తారు, కానీ అవమానాల్ని కాదు**

'రైతులకు కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం చేకూర్చాం. కానీ తెలంగాణ ప్రభుత్వం రైతు రుణ మాఫీకి ఆరు పేజీల నియమ నిబంధనల అవసరం ఏముంది. ఏ కండీషన్ లేకుండా అర్హులైన అందరికీ రుణాలు మాఫీ చేయాలి. నిజాలు చెబితే ప్రజలు నమ్మరని, వాళ్లు నిజాలు నమ్మాలనుకోవడం లేదని రేవంత్ రెడ్డి చెప్పిన మాటల క్లిప్ ప్రదర్శించారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజల్ని మోసం చేయాలని చూస్తారట. కానీ కేసీఆర్ లాంటి నేతను గద్దె దింపడానికి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించారు. అంతేకానీ హస్తం పార్టీపై ప్రేమతో కాదు. నాకు తెలిసి తెలంగాణ ప్రజలు ఆకలిని భరిస్తారు. కానీ అవమానాన్ని మాత్రం భరించలేరు. ధర్మం తాత్కాలికంగా ఓడిపోవచ్చు. నీతి, నిజాయితీనే వాళ్లు కోరుకుంటారు. మోసపూరిత హామీలు నమ్మి కాంగ్రెస కు ఓట్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడటం ఖాయమని' బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# కేసీఆర్‌కు స్వల్ప ఊరట

మొదటిపేజీ తరువాయి

ఎవరిని నియమిస్తారో చెప్పాలన్నారు.

**కమిషన్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కేసీఆర్ పిటిషన్**

విద్యుత్ కమిషన్ నియామకం, ఆ కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి ముందుగానే అభిప్రాయాలు చెప్పడం వంటి వాటిపై కేసీఆర్ మొదటి నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారం.. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం తదితర అంశాలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ యగా.. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ గులాబీ బాస్ తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కమిషన్ చైర్మన్ చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ముందే నిర్ణయానికి వచ్చినట్లుగా ప్రెస్ మీట్లు పెడుతున్నారని కోర్టుదృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ముందు హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ అనుకూల ఫలితం రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**కమిషన్ ఏర్పాటే చట్ట విరుద్ధమంటున్న కేసీఆర్**

కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ 1952, విద్యుత్తు చట్టం2003కి అది విరుద్ధమని.. దాన్ని రద్దుచేయాలని కేసీఆర్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్తు కొనుగోళ్లపై వివాదం ఉంటే.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండళ్లు తేల్చాలే తప్ప.. దానిపై విచారించే అధికారం కమిషన్‌కు లేదని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.



# ప్రేమోన్మాది చేతిలో గాయపడిన కుటుంబానికి అండగా కేటీఆర్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో ఇటీవల ఓ ప్రేమోన్మాది చేతిలో గాయపడిన గిరిజన కుటంబానికి మాజీమంత్రి కేటీఆర్ అండగా నిలిచారు. నిందితుడి దాడిలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఇద్దరు పిల్లలకి బీఆర్ఎస్ తరఫున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. పిల్లలిద్దరు దీర్ఘకాలం చికిత్స తీసుకోవాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చేలా ప్రభుత్వం 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నేడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి యువతితో పాటు ఆమె సోదరుడ్ని కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. బాధిత కుటుంబానికి 5 లక్షల ఆర్థికసాయంతో పాటు పిల్లలిద్దరి చదువు బాధ్యత తనదేనని కేటీఆర్ హామీ ఇచ్చారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా డీజీపీకి ఆదేశాలివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.




# బొగ్గు గనుల వేలంపాట రద్దు చేయాలి

■ జిఎం ఆఫీస్ ముందు ధర్నా

**బెల్లంపల్లి, విశాల భారతి** మందమరి ఏరియా జిఎం ఆఫీస్ ముందు జేఏసీ నాయకులు ధర్నా నిర్వహించి జిఎంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టి. మణి రామ్ సింగ్ మాట్లాడుతూ బొగ్గు బావులను వేలంపాట నుండి రద్దు చేయాలని జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో జిఎంకి వినతి పత్రం అందించామని తెలిపారు. రాబోయే కాలంలో సింగరేణి బావులను మూసివేసే కుట్రలు జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజా కేంద్రంలో ప్రజలతో ఏకమై టిఎన్టియుసి అన్ని జేఏసీ పార్టీలను కలుపుకొని ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించింది. కార్మికులకు అన్యాయం జరుగుతుంటే చూసుకుంటూ కూర్చునే సమస్య లేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్, టి ఎన్ టి యు సి ఉద్యోగ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల కోసం కృషి చేస్తాం

■ విరహాత్ ఆలీ, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి
■ టీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శికి సన్మానించిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమని (టీయూడబ్ల్యూజే) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ ఆలీ అన్నారు.వారి సంక్షేమం కోసం ఎల్లవేళలా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఈ మేరకు నూతనంగా ఎన్నికైన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులకు శేరిలింగంపల్లి జర్నలిస్టు నాయకులు మంగళవారం సన్మానించారు .ఈ సందర్భంగా విరాహత్ ఆలీ మాట్లాడుతూ గడచిన పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. పలు సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెట్టిందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని జర్నలిస్టుల ప్రధాన సమస్యలు అక్రిడిటేషన్, హెల్త్ కార్డు,ఇళ్ల స్థలాల కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి సలీం పాషా, ధూపం ప్రసాద్, గున్నాల అనిల్ రెడ్డి, సాద నరేష్, శ్రీనివాస్, వరుణ్, ప్రణయ్, ఎండి యాసిన్, కుమార్ యాదవ్, మహేందర్, జయరాం పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి పేదలకు వరం

**విశాలభారతి,షాబాద్:** చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు కాలే యాదయ్య తన నివాసంలో షాబాద్ మండలం మిద్దెం గూడ గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు చికిత్స చేసుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి సహా నిధి నుండి రూ. 2,50,000/ ఎల్ఓసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు రవీందర్ నాయక్,మహేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంటయ్య,శేఖర్, మహమ్మద్ అహ్మద్ జానీ, జిట్ట శ్రీనివాస్,రవి,కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఏంఏ నగర్ నివాసితులకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలి

■ ఎంసిపిఐ(యు) నాయకుల వినతి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో గత 35 సంవత్సరాల నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇచ్చిన నోటీసులను ఉపసవారించుకోవాలని ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ హెచ్ఎండిఏ సెక్రటరీ వీరారెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంసీపీఐ(యు) గ్రేటర్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ మాట్లాడుతూ..మియాపూర్ 100 సర్వే నంబర్ లోని ముజాఫర్ అహ్మద్ నగర్ (ఏంఏనగర్ )లో 35 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరచుకొని ఉన్న వారికి కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వాలు చట్టబద్ధత చేయాలనే విజ్ఞప్తులను బుట్టదాఖలు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అర కొర జీవితాలను కొనసాగిస్తూ సంవత్సరాల తరబడి నిలువ నీడ ఏర్పాటు చేసుకున్న బడుగు బలహీన వర్గ ప్రజలకు రెవిన్యూ,హెచ్ఎండిఏ అధికారులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు.మియాపూర్ పరిధిలోని అనేక సర్వే నెంబర్ల లో ప్రభుత్వ భూములను భూబకాసురులు రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఎంసీపీఐ (యు) అనేకసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ఏం ఏ నగర్ లో సంవత్సరాల తరబడి నివాసాలు ఉంటున్న వారికి నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనిఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకొని వారి నివాసాలకు చట్టబద్ధత కల్పించాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి అయ్యో రాష్ట్ర కార్యదర్శి వనం సుధాకర్,ఎంసీపీఐ (యు )గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఇస్లావ దశరథ్ నాయక్,తాండ్ర కళావతి, అంగడి పుష్ప,భాగ్యమ్మ, వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజె నూతన కమిటీకి సన్మానం

**కాప్రా,విశాలభారతి:**టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీలో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యుజే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కు అనుబంధంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న కూకట్పల్లి లో జరిగిన జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జే(ఐ జేయు)రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రసంగిస్తూ ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు తీపి కబురు చెప్పారు. 15 ఏళ్ల క్రితం కాచవాని సింగారంలో పట్టాలు వచ్చి స్థల స్వాధీనం కాకుండా పెండింగ్లో ఉన్న సమస్యకు రెండు మూడు నెలల్లో పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమస్య ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలనలో ఉందని, త్వరలో పరిష్కారం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. వాటి గురించి పట్టాదారులైన జర్నలిస్టులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సూచించారు.



# రహదారులపై శుభ్రత విషయంలో పటిష్ట చర్యలు

■ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**రహదారులను శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. వ్యర్థాలను వెను వెంటనే తొలగించాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. అలాగే బస్తీ దావకన్ మరియు అన్నపూర్ణ సెంటర్లు కూడ పరిశీలించారు.ఇంకా కొత్తగా శేరిలింగంపల్లి జోన్ పరిధిలో అన్నపూర్ణ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బయో డైవర్సిటీ, కొత్తగూడ కూడళ్లు, రాడిసన్ హోటల్ రోడ్, మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి బుధవారం పర్యటించి పారిశుద్ధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకొనకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్‌లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారీ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్‌సీ వెంట డిసీ రజినీకాంత్ రెడ్డి,అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నగేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**పటాన్ చెరు, విశాలభారతి:**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిశారు. నాయకత్వంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా..ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు డోకూరి రామ్మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాబు, అతీక్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి కృషితో ఇటు పార్టీని అటు పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్దామని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, పాల్గొన్నారు.



# టిపీసీసీ లేబర్ సెల్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా సప్పిడి భాస్కర్ నియామకం

**కూకట్ పల్లి, విశాలభారతి:**హైదరాబాద్ లో జరిగిన టిపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ సమావేశంలో కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సప్పిడి భాస్కర్ ను టిపీసీసీ లేబర్ సెల్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు గా నియమించారు. నియామక పత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ ఛైర్మెన్ ఆర్.ప్రకాష్ గౌడ్ సప్పిడి భాస్కర్ కు అందజేశారు.నియామక పత్రాన్ని అందుకున్న సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ పదవి ఇచ్చిన ఆర్. ప్రకాష్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో లేబర్ సెల్ ను బలోపేతం చేస్తూ సంఘటిత మరియు అసంఘటిత రంగాలకు చెందిన కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విదంగా పని చేస్తానని తెలిపారు.తన నియామకాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్,లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ నల్లసంజీవరెడ్డికి, గ్రేటర్ కార్యదర్శి కర్కనాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు,కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, కూకట్పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు, సప్పిడి వినీత్,అఖిలేష్, వీరేష్,కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగ చెక్కల పంపిణీ

**ఎల్బీనగర్ విశాలభారతి:**ఆషాఢమాసం బోనాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అమ్మవారి దేవాలయాలకు అందజేస్తున్న ఆర్థిక సహాయంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు ఎల్బీనగర్ ప్రసన్నాఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేసి దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ప్రభుత్వం అందజేస్తున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లకు మంజూరైన చెక్కులను దేవాలయాల కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , ఎల్బీనగర్ ఏ సి పి కృష్ణయ్య , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , చింతల అరుణ సురేందర్ యాదవ్ , కొప్పుల నరసింహా రెడ్డి , కళ్లెం నవజీవన్ రెడ్డి , బానోత్ సుజాతా నాయక్ , నాయకోటి పవన్ కుమార్ ,బిఎన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ , జక్కిడి ప్రభాకర్ రెడ్డి , మంజులా రెడ్డి , బుడ్డా సత్యనారాయణ , కుట్ల నరసింహా యాదవ్ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , శ్రీధర్ గౌడ్ , బండ సురేందర్ రెడ్డి , ఆలయ కమిటీల ప్రతినిధులు , దేవదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



# వర్షా లు కాలం,శానిటైజేషన్‌పై దృష్టి పెట్టాలి

■ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**విశాలభారతి, కంటోన్మెంట్ :**వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీ గణేష్ కాంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. నీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లతో శానిటైజర్ డిపార్ట్మెంట్ తో కలిసి ఎమ్మెల్యే చర్చించారు. కంటోన్మెంట్ బోర్డ్ ఇప్పటివరకు ఏం పనులు పూర్తి చేశారు, ఇంకా ఎలాంటి పనులు పెండింగ్ లో ఉన్నాయి అని ఆయన ఆరా తీశారు. వర్షాకాల సమస్యలను తీర్చేందుకు ఎంత బడ్జెట్ అవసరం అన్న అంశంపై ఈరోజు కంటోన్మెంట్ బోర్డు సభ్యులతో చర్చించించి ఓ నిర్ణయంకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరులు, శానిటైజర్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థులకు బ్యాంకింగ్ ఉద్యోగాలు

■ అభినందించిన ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ ప్రొ. శ్రీరాములు



**సికింద్రాబాద్, విశాలభారతి:**ఓయూ ఎంబీఏ, టెక్నాలజీ మేనేజ్మెంట్ లో 17 మంది విద్యార్థిని, విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంలో మేనేజర్ స్థాయి ఉద్యోగాలు రావడం గర్వించదగ్గ విషయమని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు అత్యధికంగా సంవత్సరానికి 23 లక్షల నుండి అత్యల్పంగా 8 లక్షల రూపాయల వరకు ప్యాకేజీ రావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హెచ్ డి ఎఫ్ సి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆరుగురు మేనేజర్లు పాల్గొని 17 మంది విద్యార్థులకు ఓయూ పరిపాలన భవనంలోని రిజిస్ట్రార్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్, సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ. తమ కాలేజీలో 4వ, సెమిస్టర్ చదువుతున్న 120 మందికి గాను 109 మంది విద్యార్థులకు వివిధ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని, ఈ నెలాఖరు కల్లా మరో 10 కంపెనీలు రాబోతున్నాయని 100% ప్లేస్మెంట్స్ పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రిటన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, ఫైనల్ ఇంటర్వ్యూల వడబోతల తర్వాత తమ విద్యార్థులు ఉద్యోగాలు దక్కించుకున్నారని చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఓయూ ఖ్యాతిని పెంపొందించేలా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న టీచర్లను రిజిస్ట్రార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ డీన్ ప్రొ. వెంకటయ్య, హెచ్ ఓ డి ప్రొ. సుధా, చైర్మన్ స్మిత, ప్లేస్మెంట్ ఆఫీసర్ జహంగీర్, డా. విద్యాసాగర్ రావు, డా. సమున్నత తో పాటు హెడ్డి ఎఫ్ సి ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- గర్ల్స్ కాలేజీ హాస్టల్ ప్రారంభిస్తాం
- విద్యార్థులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రామచంద్రు నాయక్
- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

**మరిపెడ ,విశాలభారతి:** జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు యుఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కమిటీ నాయకత్వంతో కలిసి గర్ల్స్ కాలేజీ హాస్టల్ మానుకోటకు తరలించారు. మరిపెడ కు ట్రాన్స్ఫర్ చేయగలరని మనవి మరిపెడ ఎస్టి బాయ్స్ కాలేజ్ నూతన భవనం ఏర్పాటు ప్రారంభానికి నోచుకోవడం లేదు ప్రారంభించాల్సిందిగా మనవి మరిపెడ మండల కేంద్రంలో మోడల్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ బిల్డింగు ఉన్నప్పటికీ హాస్టల్ ప్రారంభించడం లేదు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఎక్కువ గిరిజన బాలికలు ఉన్నారు. కాబట్టి రాంపురంలో రేకుల షెడ్డులో పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. నూతన భవనం ఏర్పాటు చేయండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అద్దె భవనంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని ల్యాండ్ ఉన్నప్పటికీ భవనం ఏర్పాటు చేయడం లేదు పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ల ఫీజు రియంబర్మెంటు విడుదల చేయాలని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గర్ల్స్ అధ్యభవనలు కొనసాగుతుంది సొంత భవనం నిర్మించండి ఏకోపాధ్యాయ పాలన మరిపెడ మండలంలో కొనసాగుతుంది. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయించండి సమయపాలన పాటించకపోవడం వల్ల మారుమూల తండాల్లో మారుమూల గ్రామాల్లో విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మీరు చొరవ చూపి ఉపాధ్యాయుల పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ ,సందీప్, ప్రణయ్, వెంకన్న సంధ్య ,స్వరూప, స్వాతి, దీక్షిత ,ఉమ, తదితరులు పాల్గొన్నారు.





# పరిశోధనలో జవాబుదారీతనం అవశ్యం

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో బార్క్ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని

**పటాన్ చెరు,విశాలభారతి:** పరిశోధనలో జవాబుదారీతనం ఆవశ్యమని, పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని, ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టిసారించాలని బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త, ముంబై_ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కె.ఇందియా ప్రియదర్శిని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతిక శాస్త్రం అభివృద్ధికి ప్రాథమిక పరిశోధన: రసాయన / జీవ శాస్త్రాల సమన్వయంలో సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. రసాయన, జీవ శాస్త్ర రంగాలలో ప్రాథమిక పరిశోధన, సాంకేతిక అభివృద్ధిపై ఆమె విలువైన అంతర దృష్టిలను అందించడంతో పాటు కర్క్యుమిన్, సెలినియంలపై తన పరిశోధనా ఫలితాలను సదస్యులతో పంచుకున్నారు. పరిశోధకులు సృజనాత్మకంగా యోచించాలని, ప్రాజెక్టులను ఇతరుల సహకారంతో చేపట్టాలని, వినూత్న ఆలోచనలను ప్రత్యక్ష ఉత్పత్తులుగా మార్చి, మేధో హక్కులను పొందడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె సూచించారు. ప్రశ్నలకు అడగమని ప్రోత్సహిస్తూ, వాటికి వివరణాత్మక జవాబులిచ్చారు.. తొలుత, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం అతిథిని సదస్యులకు పరిచయం చేసి, ఇతర సహాధ్యాసకులతో కలిసి సత్కరించారు. తరువాతి తరం పరిశోధకులను వినూత్నంగా ఆలోచించేలా, పనిలో శ్రేష్ఠత కోసం ప్రయత్నించేలా ప్రేరేపించేలా సాగిన ఈ ఆతిథ్య ఉపన్యాసంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై దాడి

**ఆర్మూర్, విశాల భారతి**ఆలూరు మండల కేంద్రంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఎడుగురు పేకాట రాయుల్లను పట్టుకున్నారు. సిపి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎస్సై అంజమ్మ తన సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట రాయుల్లను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.19390, ఆరు మొబైల్ ఫోన్లను పట్టుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం ఆర్మూర్ ఎస్హెచ్ఓ కు అప్పగించారు. ఈ దాడిలో లక్ష్మన్న, రాములు, అనిల్ కుమార్, నరసన్న, ఆజాములు సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు డిమాండ్

**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం డివిజన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయని ముఖ్యంగా భద్రాచలంలో వర్షాల కారణంగా కాలనీలలో వర్షపు నీరు బాగా చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దోమల వల్ల డెంగ్యూ అనేక విష జ్వరాలు వస్తాయని అధికారులు వెంటనే స్పందించి భద్రాచలం పట్టణంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రతి కాలనీలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాచలం గ్రామపంచాయతీ అధికారులు దృష్టి పెట్టి ప్రతి కాలనీలో దోమల పిచికారి చేయాలని తద్వారా విష జ్వరాలు రాకుండా ప్రజలను కాపాడొచ్చు అని అన్నారు. భద్రాచలం అన్ని కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లాలని అన్నారు అదే విధంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డెంగ్యూ మరియు విశ జ్వరాలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కుక్కిరేణి అశోక్ కుమార్ ,కంభం మెట్టు శ్రీనివాస్ ,సాగర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**కోదాడ, విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని, గుడ్లను ప్రభుత్వమే పాఠశాలలకు పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక నెలల తరబడి అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట వండి పెడుతున్నారని ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెచ్చిన అప్పుల వడ్డీలుకట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారంలో మూడుసార్లు గుడ్లను పెడుతున్నారని మార్కెట్ లో గుడ్డు ధర ఏడు రూపాయలు ఉండగా ప్రభుత్వం ఇచ్చే రేటు గుడ్డుకు సరిపోవటం లేదని అదనపు భారం కార్మికుల పైన పడుతుందని అన్నారు అంగన్వాడీ కేంద్రాలకు ఏ విధంగానైతే గుడ్లను ప్రభుత్వమే సరుపర చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గుడ్లను సరఫరా చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కిన్నెర సరోజన, ఎల్ స్వప్న, జి ధనమ్మ, మనీ, రంగమ్మ,అరుణ, సరోజిన కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పునరాలోచన ఆలోచన చేయాలి

- సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**కోదాడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు హామీ ఇచ్చిన రైతు రుణమాఫీలో ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హత గల ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతు రుణమాఫీపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల వల్ల చాలామంది రైతులు నష్టపోయే అవకాశం ఉందని వారన్నారు. ఎన్నికల ముందు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తారీఖునే పూర్తి స్థాయిలో ఎలాంటి ఆంక్షలు నిబంధన లేకుండా అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా సమీక్షలు సదస్సుల పేరుతో కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్గదర్శకాల పేరుతో రుణబారం తగ్గించుకునే ప్రయత్నం బాధాకరమని అన్నారు. రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు), పీఎం కిసాన్ పథకం ప్రామాణికమని ప్రకటించడం రెన్యువల్ చేసుకున్న రైతులకు పథకం వర్తించదని చెప్పడం బాధాకరమని అన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఏ బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రైతులమాఫీ వర్తింపచేయాలని అన్నారు.



# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మునుగోడు విశాల భారతి** టీ.ఎస్.యు.టి.ఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి, మునుగోడు, కొరటికల్ చీకటిమామిడి, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ మొదలైన పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యు.టీ.ఎఫ్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులలో చాలామంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చాయని.. ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎంతగానో కృషి చేశారని ఏండ్ల తరబడి మరుగున పడిన పదోన్నతులు ఇప్పించడంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఢిల్లీకి వెళ్లి ఎన్సీఈఆర్టీ వారితో మాట్లాడి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో బదిలీలు పదోన్నతులు కల్పించడంలో తనదైన పాత్ర పోషించారని అందుకే ఈరోజు చాలామంది ఉపాధ్యాయులు బదిలీల ద్వారా పదోన్నతుల ద్వారా లబ్ధి పొందారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో స్థానిక సంస్థలకు పారిశుద్ధ పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచక పోవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపం కనిపిస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను వెంటనే నియమించాలని, విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న చోట అదనపు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి ఉపాధ్యాయ పోస్టులు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డి.ఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని లెఫ్టోవర్ వేకెన్సీలో మిగిలిన పోస్టులను పదోన్నతుల ద్వారా నింపాలని ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెరికి నర్సింహ , సోమగాని సతీష్ కుమార్, కోశాధికారి బిక్కమాల్ల రాములు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైన దాడిలో ఆవు మృతి..

- రూ.25వేల ఆవు మృతితో రోదించిన యువ రైతు



**చిగురుమామిడి, విశాల భారతి:** మండలంలోని గాగిరెడ్డిపల్లే గ్రామానికి చెందిన దేవునూరి వెంకటేష్ అనే యువరైతు వ్యవసాయ పోలం వద్ద సోమవారం రాత్రి కట్టేసిన ఆవుపై హైన దాడి చేసి హతమర్చినట్లు బాధితుడు వెంకటేష్ రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు వెంకటేశ్ మాట్లాడుతూ సోమవారం తెల్లవారు జామున పశువుల పాక వద్దకు వెళ్తుండగా హైనలు పారిపోతుండటాన్ని గమనించి వెళ్లి చూడగా ఆవును హతమర్చినట్లు చెప్పారు.దాదాపు 25వేల రూపాయాల విలువ చేసే ఆవు మృత్యువాత పడటంతో రైతు కుటుంబం కంటతడి పెట్టారు. బాధిత కుటుంబాన్ని గ్రామ తాజామాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. భాదిత యువ రైతు వెంకటేష్ ను ప్రభుత్వం అదుకునెలా ఆటవిశాఖ అధికారులు తీసుకోవాలని అధికారులను మాజీ సర్పంచ్ వెంకటేష్ కోరారు.



# అమ్మ మాట అంగన్వాడీ బడిబాట

- అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ విద్య అమలు

**పాలకీడు, విశాలభారతి:** మండలంలోని బొత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మలు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి 36 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినదని, పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ఎవరూ కూడా ఇట్టి పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపకుండా ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారం ఫ్రీ స్కూల్ విద్యను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ గణిత భావనలు ఆటపాటలతో మేధో వికాసం శారీరక అభివృద్ధి సృజనాత్మక, మంచి అలవాట్లు మానస మానసిక వికాసంతో కండరాల అభివృద్ధి చిన్నారుల బరువుల పెరుగుదల అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని వారు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మెరుగైన పోషక ఆహారం గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు,ఆశా కార్యకర్త నాగ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

- ఎల్లంపేట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత

**మరిపెడ, విశాలభారతి:** ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎల్లంపేట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎల్లంపేట అంగన్వాడి 3 లో సూపర్వైజర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు ఉన్న పిల్లలందరినీ సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని లక్ష్యంతో ఈ అవగాహన ర్యాలీనీ నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఓనమాలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయ కుమారి, సిఏలు రజిత, గీత, ఆశా వర్కర్ జ్యోతి, గ్రామ కార్యదర్శి సురేష్, కారోబార్ హుస్సేన్, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వ కొర్రీలు ఎందుకు?

- రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ అనడంలో అర్థమేంటి?



**పాలకీడు, విశాలభారతి:** రుణమాఫీ కోసం ప్రభుత్వం పెట్టిన కొర్రీలు చూస్తుంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగమేనని సిపిఎం మండల కార్యదర్శి కంగగట్ల అనంత ప్రకాష్ అన్నారు. ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు,పాస్ పుస్తకాలు లేని రైతులు లక్షల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి సమస్యల వల్ల చాలామందికి పాస్ పుస్తకాలు రాలేదని, రేషన్ కార్డు పాస్ పుస్తకాలు ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. రీషెడ్యూల్ చేసుకున్న రైతులకు కూడా రుణమాఫీ ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 2 లక్షల పైబడి రుణమున రైతులకు మొత్తం చెల్లించిన తర్వాతే రుణమాఫీ చేస్తాననడం సరికాదని కటాఫ్ తేదీ మధ్యలో ఉన్న రుణాలన్నీ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తు

# తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి అప్పయ్య అకస్మాధిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్, ఓపి, మందుల స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కొమరం మహేందర్, డాక్టర్ గ్యానస, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం బహుమతులను ప్రధానం చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యేకు పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి వారికున్న లక్ష్యాన్ని చేదించుకోవాలని కోరారు. క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలను పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుధ్యం

■ నిద్రావస్థలో ప్రభుత్వ అధికారులు



**చింతపల్లి, విశాల భారతి** గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి ప్రత్యేక అధికారులకు దర్శనమిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అందులో భాగంగానే చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత మూడు నెలల నుండి ఏ ఒక్క అధికారి కూడా ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో డ్రైనేజీలన్నీ కూడుకుపోయి వర్షాకాలంలో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు చేరి కాలనీ వాసులు విష జ్వరాలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. చింతపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పూడిపోయిన మోరీలు, 12 వ వార్డులో వీధి దీపాలు వెలుగక, చింతపల్లి పాత గ్రామంలో ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలో రోజువారి వాడుకునే నీరు రాక రెండు రోజులకు ఒకసారి వచ్చే మిషన్ భగీరథ వాటర్ తో కాలం వెళ్లబుచ్చుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బీసీ కాలనీలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు కాలువలు పూడిపోయి ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లి చెడువాసనతో ముక్కుపుటలు అదిరిపోతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం హాస్యాస్పదమని బీసీ కాలనీ ప్రజలు వాపోతున్నారు. వర్షం వచ్చినప్పుడు కాలువలోని మురుగునీరు రోడ్డుమీదకు వచ్చి డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మురుగునీరు, వర్షపు నీరు వెంట వెంటనే వెళ్లిపోయేట్లు ఏర్పాటు చేయాల్సిన సంబంధిత అధికారులు, సిబ్బంది మీనమేషాలు లెక్కిస్తున్నారు. మోరీ వ్యవస్థను వెంటనే బాగు చేయించాలని, శివర్ల రమేష్, గజ్జఅభినవ్, చీమల వెంకటేష్ బీసీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.



# వెన్కేపల్లి తుమ్మలచెరువు గండి

■ జెసిబి సహాయంతో పూడిపించిన తాహాసిల్దార్ మంజుల



**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని వెన్కేపల్లి గ్రామంలోని తుమ్మల చెరువుకు గండి పడింది. జోరుగా కురుస్తున్న వానలకు భారీగా వరద పోటెత్తడంతో తుమ్మల చెరువుకు గండిపడింది. చెరువుకట్ట తెగే ప్రమాదం ఉందని ముందుగానే పసిగట్టిన గ్రామస్తులు, తాసిల్దార్ మంజులకు సమాచారం ఇవ్వగా తాహసిల్దార్ స్పందించి చెరువుకు తాత్కాలికంగా జెసిబి సహాయంతో మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జక్కి తిరుమల కారోబార్ గడ్డం రమేష్ రైతులు పాల్గొన్నారు.



# రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి

**సూర్యాపేట, విశాలభారతి** జులై 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎఫ్ టి యూ ) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఇరవై లక్షలకు పైగా అనేక కేటగిరీలలో వాహనాలు నడుపుతున్న కార్మికులు ఆటో, మోటార్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరికి నేటి వరకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదని,ఇప్పటికైనా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థాగత కార్యక్రమాలను చర్చించి,నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని,భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొనుటకు జరుగుతున్న మోటారు రంగ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఎస్ కె నజీర్, హామద్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మండల కార్యదర్శిగా బంధు మహేందర్



**తొర్రూర్, విశాలభారతి:** మండలం కేంద్రంలోని లయన్స్ భవన్ లో నిన్న జరిగిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో నూతన కౌన్సిల్లో మరియు మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శిగా బందు మహేందర్, సహాయ కార్యదర్శిగా పెరబోయిన కిరణ్ కుమార్ లను సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి, తమ్మెర విశ్వేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరమని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్మికుల ప్రజా సమస్యల పైన పోరాటాలకు ప్రత్యేక పోరాటాలు నిర్వహిస్తామని స్థానిక, రాష్ట్ర, జాతీయ పిలుపుల మేరకు పని చేస్తూ ప్రజా పోరాటాలు ముందుంటామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మా ఎన్నికకు సహకరించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని జాన్కంపేట్ కస్తూర్బా విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయడానికి సిబ్బంది (నాన్ టీచింగ్ స్టాఫ్) నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వనజ, కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్ వినోద తెలిపారు. ఖాళీ పోస్టులు 1.హెడ్ కుక్ (క్వాలిఫికేషన్ టెన్త్), 2.అసిస్టెంట్ కుక్ (క్వాలిఫికేషన్ సెవెంత్), 3.స్వీపర్ (క్వాలిఫికేషన్ సెవెంత్)పై వారి వేతనం రూ.9750. పై వాటికి పనిచేయుటకు అర్హత, ఆసక్తి గల మహిళలు మూడు రోజులలో అనగా (జూలై 18, 19, 20 )లో మండల విద్యాధికారి కేంద్రం (ఎంఆర్సి వేల్పూర్) లో దరఖాస్తులు చేసుకోగలరని తెలిపారు.

# అక్రమ బట్టి రవాణాపై చర్యలు లేవా

■ ఇష్ట రాజ్యాంగ మట్టి తరలిస్తున్న నిర్వాహకులు
■ పట్టించుకోని అధికారులు



**చింతపల్లి విశాల భారతి** రాజు తలుచుకుంటే దెబ్బలకు కుదవ అన్నట్టుగా తయారయింది చింతపల్లి మండల పరిస్థితి. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో కొందరు చెలరేగిపోతున్నారు. ప్రధానంగా కుర్మేడ్ వింజమూరు, అంగడి కురుమ పల్లి, నసర్లపల్లి వెంకటంపేట(తేదేడు), మల్లారెడ్డిపల్లి, దేవరకొండ, కొండమల్లేపల్లి, గుర్రంపోడు, గడియగౌరారం, తిరుమలాపురం, నిలవలపల్లి ఉప్పరపల్లి తదితర గ్రామాలోని చెరువుల్లో అక్రమంగా వండ్రు మట్టిని టిప్పర్లల్లో తరలిస్తున్నారు. నిబంధనల విరుద్ధంగా అధికారులతో కుమ్మక్కై మట్టిని ఇష్టరాజ్యంగా తరలిస్తున్నారు. దీంతో రహదారులు కోతకు గురై గుంతల మయంగా మారుతున్నాయి. వాహన చోదకులు రాత్రి వేళల్లో వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అనుమతుల పేరుతో .. చెరువులు నాలా అనుమతి కొంతవరకు తీసుకొని ఇష్టరాజ్యంగ అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తున్నారు. నాలా అనుమతి పొందుతే రైతుబంధు పథకం అమలు కాదని ఇష్ట రాజ్యాంగ తరలిస్తున్నారు. రాత్రి వేళల్లో సైతం నాగార్జునసాగర్ హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన రహదారిపై తరలిస్తున్నారు. చెరువులలో రెండు ఫీట్ల లోతుల మట్టని తీసుకోవాలని అధికారులు ఆదేశించినప్పటికీ జెసిబి సహాయంతో భారీ గుంతలు ఇస్తూ అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలి అని స్థానికులు చెబుతున్నారు.



# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లిమండలంలోని వెంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ నేతృత్వంలో చిన్నారులకు మంగళవారం అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు విద్యతోపాటు ఆటపాటలతో లాలించి క్రమశిక్షణ కలిగి ఉండేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, హెల్పర్ మునుకుంట్ల బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు



# అమ్మ మాట-అంగన్వాడి బాట ర్యాలీ

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా రాలిని మంగళవారం నిర్వహించారు. అంగన్వాడి పాఠశాలకు కొత్త పాఠ్య ప్రణాళిక ద్వారా పిల్లలకు ఆటపాట కథ స్వేచ్ఛ ఆటల ద్వారా సులభతరం నుంచి కష్టతరం విద్య అంగన్వాడి కేంద్రం 2 నుంచి 5 సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధన పద్ధతి రూపొందించారని చెప్పడం జరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కొమ్ము కొంగ, చింతల శ్రీలత, మేకపోతుల రేణుక, అంగన్వాడి ఆయాలు పిల్లలు మరియు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి** పల్లెబాట కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్యక్షతన అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామంలో ఉన్న వేడుకల మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రజల నుండి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. తదనంతరం సింగరాజు పల్లి గ్రామం నుండి విచ్చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో మడిపల్లి నర్సయ్య, మడిపల్లి అంజయ్య, జటంగి పరుశరాములను కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరాజుపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ.పెద్ద మల్లారెడ్డి, నల్ల యాదగిరి, చింతల శ్రీనివాస్ అటికం నరసయ్య, ఎల్లయ్య, జాటోత్ చంద్రయ్య, చింతల శ్రీను, జోగు నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

■ రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కొత్తగూడెం గ్రామస్తులు



**అనంతగిరి, విశాలభారతి:** రైతుల పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించి,ఫెన్సింగ్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం,కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు తమ సంతకలతో కూడిన వినతి పత్రమును మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొత్తగూడెం గ్రామం నుండి కట్టుకసారం,స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్,రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు గత పూర్వీకుల నుండి ఉన్నదని అట్టి రోడ్డును గ్రామానికి చెందిన చేకూరి ప్రసాద్, చేకూరి కోటయ్య ఇద్దరు కలిసి రోడ్డున అక్రమంగా కలుపుకొని సిమెంట్ మోగరాలను పాతి ఫెన్సింగ్ వేశారని,అట్టి రోడ్డు పెన్షన్లు తొలగించి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# ముస్లింలకు మోహరం పండుగ శుభాకాంక్షలు

■ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాభారతి** ముస్లింలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మోహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతని అన్నారు. మానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ ప్రత్యేకతని కలెక్టర్ పేర్కొన్నారు.



# శ్రీశైల భ్రమరాంభ మల్లికార్జున సేవలో ఆలేరు మహిళలు

**ఆలేరు, విశాలభారతి:** జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున దేవాలయంలోని అన్నప్రసాద సత్రంలో అన్న ప్రసాదానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణ సేవలో పాల్గొన్నారు. ఆలేరు మహిళలు ఈ సందర్భంగా శ్రీశైల క్షేత్రం లో భక్తులకు సేవ చేసే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉషాకీర్తితో పాటుగా,శైలజ,విజయ,రమా, మమతా, కళావతి, నర్మధ,పద్మ, ప్రమీల, కాళేశ్వారి తదితరులు పాల్గొన్నారు.



# తాడువాయి మెడికల్ క్యాంప్‌ని సందర్శించిన తహసీల్దార్

**కోదాడ, విశాలభారతి:** మునగల మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించిన మునగాల తహసిల్దార్ ఆంజనేయులు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం ఏర్పాటు గురించి, పలు సూచనలు చేయటం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఇండ్లలాలో మురుగు నీరు నిల్వ లేకుండా వీదులలో గేదెలను కట్టి వేయటం, మానుకోవాలి, దోమలు నివారణకోసం వీదులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగిందని అన్నారు. అనారోగ్యం బారిన పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం డాక్టర్ వైష్ణవి, డాక్టర్ వినయ్ కుమార్, వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ, శారద, శ్రీనివాస్, లింగయ్య, ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశ వర్కర్లు గ్రామ కార్యదర్శి అప్పగాన్ని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

■ ఎంఆర్పిఎస్ దుర్గ ప్రసాద్



**భద్రాచలం, విశాలభారతి:** వర్షాకాలం సీజన్ లో వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తోకల దుర్గ ప్రసాద్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు వస్తున్న వ్యాధులు జలుబు దగ్గు, జ్వరం, డెంగ్యూ, మలేరియా వస్తుంటే కనీసం బ్లీచింగ్ చల్లడం కూడా లేదనీ ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. భారీ వర్షాల నేపథ్యంలో స్లం ఏరియాలలో విపరీతమైన దోమల కాటుకు గురై, విష జ్వరాలు వస్తుంటే వాటిని నివారించే అధికారులే లేరని ఆయన అన్నారు. అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు పెట్టాలని, భద్రాచల ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్స్ ట్రాన్సర్ గా తరలి వెళ్లిపోవడం ఆపాలని, సీజనల్ వ్యాధులు పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ల ట్రాన్సఫర్లు ఆపాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.

# రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధన ఎత్తివేయాలి

■ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి, విశాలభారతి:** రైతుల రెండు లక్షల రుణమాఫీకి రేషన్ కార్డ్ నిబంధన పెట్టడంతో అనేకమంది రైతులకు నష్టం జరుగుతుంది. కాబట్టి వెంటనే ఆ నిబంధన ఎత్తివేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం సిపిఐ కార్యాలయం నుండి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడం మూలంగా అర్హులైన అనేక మంది రైతు కుటుంబాలు రకరకాల కారణాలతో వేరుపడి కుటుంబాలుగా చలామణి అవుతున్నారని వారందరికీ రేషన్ కార్డు ఉండాలి. అనే నిబంధన తెలంగాణ ప్రభుత్వం పెట్టడం మూలంగా తీవ్ర నష్టం జరుగుతుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.



# బచ్చల మల్లి నుంచి ఫోక్ మెలోడీ

యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి' మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా సెప్టెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఫస్ట్ లుక్, అల్లరి నరేష్ బర్త్ డే స్పెషల్ గ్లింప్స్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచాయి. మేకర్స్ ఇప్పుడు మ్యూజిక్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో రిలీజ్ అయ్యింది. సీతారామం ఫేమ్ కంపోజర్ విశాల్ చంద్రశేఖర్ ఫోక్, ఫంక్ బ్లెండ్ చేస్తూ పాటను స్కోర్ చేసారు. ఈ మెలోడీని సింధూరి విశాల్‌తో కలిసి హనుమాన్ కంపోజర్ గౌరా హరి మెస్మరైజింగ్ పాడారు. అల్లరి నరేష్, అమృత అయ్యర్‌ల అద్భుతమైన బాండింగ్‌ని లిరిసిస్ట్ శ్రీమణి చాలా ఆకర్షణీయంగా అందించారు. లీడ్ పెయిర్ ఒకరినొకరు ఎంతగా ప్రేమిస్తున్నారో ఈ పదాలు వివరిస్తాయి. నరేష్ తన భార్యకు ఏదో ఒక స్పెషల్ ప్రెజెంట్ చేయలాని కోరుకుంటుండగా, ఆమె తన జీవితాంతం అతనితో గడపాలని కోరుకుంటుంది. విజువల్స్ కంపోజిషన్ బ్యూటీఫుల్ గా ఉన్నాయి. అల్లరి నరేష్, అమృత అయ్యర్ అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఇది ఖచ్చితంగా మీ ప్లేలిస్టు లో న్యూ ఫేవరేట్.



# 'మనోరథంగల్'ని ప్రకటించిన ZEE5

MT వాసుదేవన్ నాయర్ పుట్టినరోజు సందర్భంగా 9 మంది సూపర్ స్టార్‌లు, 8 మంది లెజెండరీ ఫిల్మ్ మేకర్స్‌తో మలయాళ ఇండస్ట్రీలోని అత్యుత్తమ టెక్నీషియన్లంతా కలిసి 9 ఆసక్తికరమైన కథలతో రాబోతోన్న 'మనోరథంగల్' ట్రైలర్‌ను విడుదల చేశారు. మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఆగస్ట్ 15న ZEE5లో స్ట్రీమింగ్ కానుంది. భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, మలయాళ చిత్రసీమలో కొత్త శకానికి నాంది పలికే సరికొత్త వెబ్ సిరీస్ 'మనోరథంగల్'ను ప్రారంభించారు. M.T. అని ముద్దుగా పిలుచుకునే సాహితీ దిగ్గజం మాదత్ తెక్కెపాట్టు వాసుదేవన్ నాయర్ 90వ పుట్టిన రోజుని పురస్కరించుకుని రూపొందించిన ఈ అద్భుతమైన చిత్రం ఆగస్టు 15న ప్రీమియర్‌గా ప్రదర్శించబడుతుంది. 'మనోరతంగళ్' వాసుదేవన్ నాయర్ రచించిన తొమ్మిది కథల సంకలనమే ఈ వెబ్ సిరీస్. ఈ తొమ్మిది కథలకూ ఓ కనెక్షన్ ఉంటుంది. 9 మంది సూపర్ స్టార్‌లు, 8 మంది లెజెండరీ దర్శకులతో ఈ వెబ్ సిరీస్ ZEE5లో రాబోతోంది. ZEE5 ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ కల్రా మాట్లాడుతూ..'ZEE5లో రానున్న 'మనోరథంగల్'తో మాలీవుడ్ టాలెంట్ అంతా ఒకే చోటకు రానుంది. ఇది MT వాసుదేవన్ నాయర్‌కు నివాళిలా ఉంది. సాహిత్య దిగ్గజం, సినిమాటిక్ దూరదృష్టి గల అతని 90వ బర్త్ డే సందర్భంగా ఇది జీ5లో రాబోతోన్నందుకు మాకు ఎంతో ఆనందంగా, గర్వంగా అనిపిస్తోంది. ఈ వెబ్ సిరీస్ మలయాళ సినిమా అసాధారణమైన సృజనాత్మకతను అందరికీ చూపించినట్టు అవుతుంది. వీక్షకులు తమ స్థానిక భాషలో చూసేందుకు వీలుగా 'మనోరతంగల్'ని హిందీ, తమిళం, కన్నడ, తెలుగు భాషల్లోకి డబ్బింగ్ చేస్తున్నామ'ని అన్నారు. దర్శకుడు ప్రియదర్శన్ మాట్లాడుతూ.. "కలలు కనడం జీవితంలో ఒక భాగమని, నేను సినిమాలు తీయాలని కలలు కన్నాను. ఎంటీ వాసుదేవన్ నాయర్‌తో సినిమా చేయడంతో నా కల నిజమైంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైనది. ఇది నా 97వ చిత్రం. నేను ఎం.టి. వాసుదేవన్ నాయర్‌తో ఒక చిత్రాన్ని రూపొందించడానికి ప్రయత్నించాను. మనోరథంగళ్‌లో రెండు కథలకు డైరెక్షన్ చేశాను. ఈ కలను నిజం చేసినందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని అన్నారు.



# 'డబుల్ ఇస్మార్ట్' సెకెండ్ సింగిల్ రిలీజ్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ సెన్సేషనల్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అదేవిధంగా, ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకెండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ, మరో మాస్-అపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు, సినిమా సెకెండ్ సింగిల్ మార్ ముంత చోడ్ చింత విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యులర్ గా వున్నాయి, హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీ పార్టీ నంబర్‌కి వైబ్ ని యాడ్ చేస్తోంది, మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్ తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. ఇన్స్ట్రుమెంట్స్ హై ఎనర్జీని ఇస్తున్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్ గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్స్ట లెవల్ లో వుంది. అతని డ్యాన్స్ కన్నుల పండువగా వుంది. హుక్ స్టెప్ ఇన్స్టంట్ గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్ ని యాడ్ చేశారు, లైవ్లీ సెట్స్ లో షూట్ చేశారు. దేశీ పార్టీస్ టైంలో ఈ పాట ప్రతి ఒక్కరికీ ప్రైమ్ చాయిస్ అవుతుంది.



# కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ 'మాక్స్' టీజర్

కన్నడ స్టార్ హీరో, అభినయ చక్రవర్తి బాద్‌షా కిచ్చా సుదీప్ నటించిన 'మాక్స్' టీజర్‌ను మంగళవారం (జూలై 16) నాడు విడుదల చేశారు. యాక్షన్ జానర్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఈ మాక్స్ టీజర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మాక్స్ పాన్‌ఇండియన్ సినిమాగా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మాక్స్ మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కిచ్చా సుదీప్ చాలా కాలం తరువాత మళ్లీ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. టీజర్‌లో అతని డెమిగాడ్ లుక్ అభిమానులకు ఐ ఫీస్ట్‌లా ఉంది. మాస్, యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకునేలా సినిమాను తీయబోతోన్నారని టీజర్ చూస్తేనే తెలుస్తోంది. విజయ్ కార్తికేయ దర్శకత్వంలో రాబోతోన్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, సంయుక్త హోర్నాడ్, ప్రమోద్ శెట్టి తదతరులు నటించారు. అజనీష్ లోక్‌నాథ్ చిత్రానికి సంగీతం అందించారు. వి క్రియేషన్స్ బ్యానర్‌పై కలైపులి ఎస్ థాను, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్‌పై కిచ్చా సుదీప్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

# రోటి కపడా రొమాన్స్ టీమ్‌ను చూస్తుంటే ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి



'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. సోమవారం ఈ చిత్రంలోని గలీజ్ సాంగ్ ఆవిష్కరణ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మట్లాడుతూ ఇటీవల ప్రివ్యూ వేశాం. సినిమా అందరికి బాగా నచ్చింది. సినిమాలో ఈ గలీజ్ సాంగ్‌ను చూసిన వాళ్లంతా ఈ సాంగ్‌ను విడుదల చేయమని కోరారు. అందరి కోరిక మేరకు ఈ రోజు విశ్వక్‌సేన్ చేతుల మీదుగా ఈ సాంగ్‌ను విడుదల చేశాం. తప్పకుండా చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ 'సినిమా విజయంపై చాలా విశ్వాసంతో వున్నాం. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే మనసు వుంది. అందుకే అతను ఈరోజు మంచి స్థాయిలో వున్నాడు. ఈ సినిమా లాంగ్ జర్నీ. సినిమా గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌కు మంచి టేస్ట్ వుంది. లవ్‌స్టోరీస్ మీద మంచి జడ్డిమెంట్ వుంది. ప్రతి సినిమాను ఎంతో పాషన్‌తో నిర్మిస్తాడు. ఈ సినిమా టీమ్‌ను, హీరోలను చూస్తుంటే నాకు ఈ నగరానికి ఏమైంది రోజులు గుర్తొస్తున్నాయి. హీరోలు, హీరోయిన్స్ చక్కగా వున్నారు. ఈ సినిమా విజయం సాధించి టీమ్ అందరికి మంచి పేరు తీసుకరావాలి. ఈ సినిమాను థియేటర్‌లో అందరూ చూడాలి. నిర్మాతలకు మంచి వసూళ్లు రావాలని కోరుకుంటున్నాను అన్నారు.

# 20 ఏళ్ల తర్వాత కూడా అదే అందం

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కాబోతుంది. మంచు మనోజ్ హీరోగా నటించిన శ్రీ సినిమాలో హీరోయిన్ గా నటించడం ద్వారా తెలుగు ప్రేక్షకులకు తమన్నా పరిచయం అయ్యింది. మొదట్లో ఆశించిన స్థాయిలో హిట్స్ దక్కకున్నా హ్యాపీడేస్ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. హీరోయిన్ గా పుష్కర కాలం పాటు స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా సినిమాలు చేస్తూ వచ్చింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఇండస్ట్రీలో హీరోయిన్స్ అడుగు పెట్టిన పది పన్నెండు సంవత్సరాలకు ఫేడ్ ఔట్ అవుతూ ఉంటారు. కొందరు ఉండాలని ప్రయత్నించినా కూడా ఏదో ఒక కారణం వల్ల బరువు పెరగడం వంటివి జరిగి అందం తగ్గిపోతారు. కానీ మిల్కీ బ్యూటీ తమన్నా మాత్రం ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు అవుతున్నా కూడా ఇంకా ఏమాత్రం తగ్గడం లేదు. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ తాజా ఫోటో షూట్ తో మరోసారి నిరూపించింది. తన నడుము అందం చూపిస్తూ క్లీవేజ్ షో తో మతి పోగొట్టిన ముద్దుగుమ్మ తమన్నా అందరిని మరోసారి సర్‌ప్రైజ్ చేసింది. ఈ స్థాయిలో అందంగా ఉండటం వల్లే ఇప్పటికి కూడా బిజీగా ఉంది. ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాల్లో వరుసగా నటించకున్నా కూడా ఈమె తోటి హీరోయిన్స్ తో పోల్చితే మాత్రం బిజీగానే ఉంది. సినిమాలు, సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బం, ఐటెం సాంగ్స్ ముఖ్యంగా సోషల్ మీడియా... ఇలా ప్రతి చోట కూడా తమన్నా కనిపిస్తూ కన్నుల విందు చేస్తూనే ఉంది.





# 'సర్దార్ 2' పవర్ ఫుల్ క్యారెక్టర్ లో ఎస్ జె సూర్య

హీరో కార్తి 'సర్దార్' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ క్యారెక్టర్ లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కార్తీ, ఎస్ జె సూర్యలని స్క్రీన్ పై చూడటానికి ఫ్యాన్స్ ఎక్సయిటింగ్ గా ఎదురుచూస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్ తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కనుంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.